

సుమధురోత్సవ నృత్యసంగీత విభావరి పాల్గొన్న కళాకారులు

## వైభవంగా సంగీత సుమధురోత్సవం

రవీంద్రభారతి, డిసెంబరు 26 ప్రభాతవార్త : ప్రముఖ కూచిపూడి నృత్యకళాసంస్థ సుమధుర ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో 18వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రముఖ నాట్యగురువు శ్రావ్య మానస భోగిరెడ్డి శిష్యులు 300మంది కళాకారులు సుమధురోత్సవం పేరిట అత్యంత అద్భుతం, అంగరంగ వైభవంగా ప్రదర్శించిన నృత్యసంగీత విభావరి విచ్చేసి అశేష రసజ్ఞులైన ఔత్సాహిక ప్రేక్షకులు, కళాప్రియులను రంజింపజేసి సంగీతలోకంలో విహరింపజేశారు. కళాకారులు తమ సుమధురోత్సవాన్ని ముఖ్యంగా ఆనంద తాండవం, మండోదర శబ్దం, శివాష్టకం, కదన కుతూహలం, తిల్లానా తదితర వివిధ శాస్త్రీయ నృత్యాలను కన్నుకింపుగా ప్రదర్శించి ఆహుతుల హర్షధ్వానాలను అందుకున్నారు.



# హైదరాబాద్ వార్త



దేహ శుద్ధి చేస్తున్న మహిళ బంధువులు

## వాట్సాప్ ఫోన్‌లో అమ్మాయిలను వేధిస్తున్నాడు

హైదరాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త : అతను చదివింది బిఎస్‌సి, గంజాయికి బానిసై మహిళలను టార్గెట్ చేసుకొని ఫోన్‌లో అశ్లీల మెసేజ్‌లతో వేధింపులు చేస్తున్నాడు. డయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్న యువకుడు నాని అలియాస్ సికిందర్ (26) అక్కడికి వచ్చే వారి ఫోన్ నెంబర్లకు ఫోన్ చేస్తూ వేధించే నానిని మంగళవారం మహిళ బంధువులు చితకబాదారు. సమాచారం అందుకున్న సూరారం పోలీసులు తీవ్రంగా గాయపడ్డ పోకిరిని స్టేషన్‌కు తరలించారు.

# స్వాప్ బదలీలు చేపట్టాలి

### ప్రజావాణిలో ఉపాధ్యాయ దంపతులు, పిల్లలు, తల్లిదండ్రుల మొర



ప్రజావాణి ప్రదర్శన చేస్తున్న ఉపాధ్యాయ దంపతులు

సైఫాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త: ఉపాధ్యాయ దంపతులను ఒకే జిల్లాకు బదిలీ చేయాలని 13 జిల్లాల నుంచి తరలివచ్చిన వందలాది మంది మంగళవారం ప్రజావాణిలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. క్రమం తప్పకుండా ఉపాధ్యాయ దంపతులు ప్రజావాణిలో అప్పీల్ చేస్తున్నారు. నేడు సంబంధిత అధికారులు వినతి ప్రతాన్ని సమర్పించారు. ప్లకార్డులు చేబూని ఉపాధ్యాయ దంపతులను ఒకే చోటకు బదిలీ చేయాలని, ప్రభుత్వం 13 జిల్లాల స్పౌజ్ బదిలీలు చేపట్టాలని, మాపైన మానవత్వం, కరుణా చూపాలని, ఈ ప్రభుత్వంపైన, సిఎం రేవంత్‌రెడ్డిపైన సమ్మకం ఉందని ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా స్పౌజ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు వివేక్, కో-ఆర్డినేటర్లు నరేష్, కృష్ణ, అర్చన, సువర్ణలక్ష్మి, లలితాంబ, రవీందర్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన అశాస్త్రీయమైన జివో నెంబరు 317 వల్ల ఉపాధ్యాయ దంపతులు భార్య ఒకచౌట, భర్త మరొకచౌట, పిల్లలు ఇంకొకచోట, తల్లిదండ్రులు వేరే చోట వందల కిలోమీటర్ల దూరంలో నివసిస్తూ మానసిక ఆవేదన చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రోజు వందల కిలో మీటర్లు ప్రయాణించడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటున్నాదని, మానసిక క్షోభకు గురవుతున్నామని, ప్రజా వాణి ద్వారా తమ సమస్యను మంత్రులకు, అధికారులకు విజ్ఞప్తి చేసున్నామని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా తీవ్రమైన ఇబ్బందులకు గురైనామని ఆందోళన వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వం విడుదల చేసిన మెమో 1655 ప్రకారం ఉపాధ్యాయ దంపతులను ఒకే జిల్లాకు చేర్చవలిసి ఉన్నప్పటికి అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదని వారు ఆరోపించారు. రెండు సంవత్సరాలుగా అధికారులు, మంత్రుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగామని, శాంతియుతంగా ఆందోళనలు చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మానీయ కోణంలో ఆలోచించి ఉపాధ్యాయ దంపతులను ఒకే జిల్లాకు బదిలీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# విచారణకు పిలిచి హింసించారు

**దర్యాప్తు పేరుతో కెపిహెచ్‌బి పోలీసుల అత్యుత్సాహం ● ప్రైవేటు బ్యాంకు మేనేజర్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగం**

**నడవలేని స్థితిలో యువకుడు ● కెపిహెచ్‌బిలో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**



బాధితుడు మొవ్వ ప్రణీత్

**కొందరు పోలీసులు అధికారం ఉందికదా అని అతిగా వ్యవహరిస్తున్నారు. అమాయకుల పట్ల అత్యంత దారుణాలకు పాల్పడుతున్నారు. అవకాశం దొరికితే చాలు అధికారమంతా మా ఇంటి గుమ్మం చుట్టూ ఉంటుందని అహంభావాన్ని ప్రదర్శిస్తున్నారు. తప్పొప్పులేవో సరిగ్గా తెలుసుకోకుండానే దర్యాప్తు పేరుతో విచక్షణరహితంగా పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి చిత్రహింసలకు గురి చేస్తున్నారు. ఇలాంటి సంఘటనే ఒకటి కెపిహెచ్‌బి కాలనీ ఠాణాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.**

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 26, ప్రభాతవార్త : కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు దర్యాప్తు పేరుతో అత్యుత్సాహం ప్రదర్శించి బ్యాంకు మేనేజర్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగించి విచక్షణారహితంగా చితకబాది నడవలేని నిస్సహాయ స్థితికి లోను చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కెపిహెచ్‌బి పోలీసులు తనను పోలీస్ స్టేషన్‌లో చిత్ర హింసలకు గురి చేశారంటూ తన భార్య ఇచ్చిన ఫిర్యాదుతో అరికాళ్ళు, చేతులపై లాఠీలతో విచక్షణారహితంగా కొట్టి తీవ్రంగా గాయపరిచారని బాధితుడు ఆరోపించారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు తనను కొట్టారని చెప్పుకోలేని పదజాలంతో అసభ్యంగా దూషించారని తనపై దాడిని ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నాడు. గుంటూరు జిల్లా లక్ష్మీపురం వాసి మొవ్వ ప్రణీత్‌కు అదే జిల్లాకు చెందిన శ్రీలక్ష్మీతో 2018లో వివాహమైంది. భార్యభర్తల మధ్య విభేదాలతో ఇద్దరూ విడిపోయారు. ప్రస్తుతం ఒక ప్రయివేట్ బ్యాంక్ మేనేజర్‌గా పనిచేస్తున్న ప్రణీత్ హైదరాబాద్‌లోని నిజాంపేట్‌లో ఉంటున్నారు. భార్య ఫిర్యాదు మేరకు గతంలో గుంటూరులోని దిశ పోలీస్ స్టేషన్‌లో గృహహింస కేసు నమోదైంది. ఈ కేసు నడుస్తుండగానే నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో భార్య మరోసారి ఫిర్యాదు చేసినా అప్పటికే కేసు నమోదైనం దున తీసుకోలేదు. తాజాగా ఆమె నెల రోజుల క్రితం సైబరాబాద్‌లోని కెపిహెచ్‌బి ఠాణాలో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు పేర్కొన్నారు. పోలీసులు ఫోన్ చేసి కేసు సెటిల్‌మెంట్‌కు రావాలని సూచించారు. గత గురువారం ఠాణాకు వెళ్ళగా నాలుగైదు గంటలు ఠాణాలో ఉంచారని మరోసారి రావాలని తిప్పి పంపించారన్నారు. శనివారం ఉదయం ఠాణాకు వెళ్ళి గుంటూరులో తన భార్య ఫిర్యాదు మేరకు నమోదైన కేసు విచారణ జరుగుతోందని చెప్పి సంబంధిత పత్రాలను పోలీసులకు చూపించారు. పరిశీలించిన పోలీసుల కొద్దిసేపు ఇన్స్‌పెక్టర్‌తో మాట్లాడాక ఫోన్లు, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారనీ చెప్పారు. తరువాత ఇన్స్‌పెక్టర్ గదిలోకి తీసుకెళ్ళి అసభ్యంగా దూషిస్తూ కానిస్టేబుళ్ళు, ఎస్సై త్రీవంగా కొట్టారనీ భార్య సర్టిఫికెట్లు నీ దగ్గర ఉన్నాయంటూ బెదిరిస్తూ రాత్రి వరకూ వేధించారనీ వాపోయారు. భార్యతో కేసును తేల్చుకోవాలని లేకుంటే తల్లితండ్రులు, బంధువుల్ని కూడా జైల్లో వేస్తామన్నారనీ చివరకు శని వారం రాత్రి 11 గంటలకు మా బాబాయ్ పూచీకత్తుపై వదిలేశారనీ ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర గాయాలు కావడం వల్ల రెండ్రోజులు గాంధీ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాల్సి వచ్చిందనీ బాధితుడు పేర్కొన్నారు.

# మరణానంతరం బయట పడింది

### డేంజర్ బెల్స్ మోగిస్తున్న కరోనా ● ఉస్మానియాలో ఇద్దరు మృతి



**కరోనా వైరస్ మళ్లీ కలవరపెడుతోంది. నగరంలో కరోనా కేసులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. తగ్గుముఖం పట్టిందనుకున్న మహమ్మారి మరోసారి విస్తరిస్తోంది. ఉస్మానియాలో చికిత్స పొందుతూ ఇద్దరూ చనిపోయారు. చనిపోయిన తర్వాత వీరిద్దరికీ కరోనా పాజిటివ్ అని నిర్ధారణ కావటం కలకలం రేపుతోంది. అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చేరిన వీళ్లిద్దరి వయస్సు ఒకరికి 60 ఏళ్లు..మరోకరికి 42 ఏళ్లు. ఇతర అనారోగ్య సమస్యలతో చనిపోయారని..అయితే వీరికి చనిపోయిన తర్వాత కరోనా పాజిటివ్ అని తేలినట్లు డాక్టర్లు వెల్లడించడం విశేషం. మరో ముగ్గురు కరోనాతో ఐసోలేషన్ వార్డులో చికిత్స పొందుతున్నారని..వారి ఆరోగ్యం నిలకడగా ఉందని వివరించారు. ఆస్పత్రిలో డ్యూటీ చేస్తున్న ఇద్దరు పీజీ మెడికోలకు కరోనా పాజిటివ్ అని పరీక్షల్లో రిపోర్టు వచ్చిందని, వారిని ఐసోలేషన్‌లో ఉంచినట్లు వెల్లడించారు.**

**చనిపోయిన తర్వాత బయటపడిన కరోనా**

**ఇద్దరు జూనియర్ డాక్టర్లకూ కరోనా పాజిటివ్**

**భయాందోళనలో నగరవాసులు**

హైదరాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త : దీంతో కరోనా కేసులు కలవరపెడుతున్నాయి. చాప కింద నీరులా విస్తరిస్తోంది. ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్‌లో నాలుగు పాలిజిటివ్ కేసులు నమోదయ్యాయి. పాజిటివ్ వచ్చిన శాంపుల్స్‌నీ జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పుణె పంపుతున్నారు. త్వరలో గాంధీ ఆస్పత్రిలో రాష్ట్ర ఆరోగ్య శాఖ జీనోమ్ సీక్వెన్సింగ్ ప్రారంభించనుంది. ఇప్పటికే చలి తీవ్రతతో శ్వాస సమస్యల కేసులు విపరీతంగా పెరుగుతున్న విషయం తెలిసిందే. కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్నా కూడా సీరియస్‌గా ఎవ్వరూ లేకపోవడం..ఇంకా స్టేబుల్‌గా ఉన్నారు. అయితే ఇదే సీజన్‌లో ఎక్కువగా ఆస్తమా,కేసులు ఎక్కువగా వస్తుంటాయి. కాబట్టి ప్రజలు జలుబు, ఆస్తమాకు చాలా లైట్ తీసుకుంటున్నారు. దీంతో ఆసుపత్రులకు వెళ్లే వారికి ప్రతి ఒక్కరిని కోవిడ్ పరీక్షలకు న్విహిస్తున్నారు.

కోవిడ్‌గా గుర్తించబడితే..వారిని ఐసోలేషన్ వార్డుకు పంపుతామని ఆరోగ్య శాఖ అధికారులు స్పష్టత ఇచ్చారు. ఎటువంటి ఆటంకాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు పేర్కొంటున్నారు. మెడిసిన్స్, పరికరాలతో సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. చెస్ట్ హాస్పిటల్‌లో వైద్యులు, సిబ్బంది సన్నద్ధంగా ఉన్నామని క్లారిటీ ఇచ్చారు. కాగా.. రాష్ట్రంలో మొత్తం 56 కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. అత్యధికంగా హైదరాబాద్ జిల్లా 45 కేసులు నమోదయ్యాయి. రంగారెడ్డిలో 3, సంగారెడ్డిలో 2, కరీంనగర్‌లో 1, ఖమ్మంలో 1, వరంగల్‌లో 2, మెదక్‌లో ఒకటి చొప్పున గుర్తించారు అధికారులు. ఇక హైదరాబాద్‌లో ఉన్న పాజిటివ్ కేసుల్లో పీవర్ ఆస్పత్రిలో 6 పాజిటివ్ కేసులు కాగా, చెస్ట్ హాస్పిటల్‌లో 4 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇక నిలోపర్‌లో 2, గాంధీ ఆస్పత్రితో పాటు ఇతర ఆస్పత్రుల్లో ఉన్నాయని తెలిపారు. ఉస్మానియా ఆస్పత్రిలో 10 పాజిటివ్ కేసులు కాగా, అందులో 8 మంది హోం ఐసోలేషన్‌లో ఉన్నారు. ఒకరు అడ్మిట్ అయ్యి ట్రీట్మెంట్‌లో ఉన్నారు. మరొకరు మృతి చెందడంతో తొలి కరోనా మననకేసుగా నమోదు అయ్యిందని వైద్యులు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరు మాస్క్ తప్పనిసరిగా వాడాలని సూచించారు.కాగా, జేఎన్ 1 వేరియంట్ కూడా ప్రజల ఆరోగ్యంపై పెద్దగా ప్రభావితం చూపదని డబ్ల్యూహెచ్‌వో స్పష్టం చేసింది. అయితే..ప్రజలు ముందుజాగ్రత్త చర్యలు తప్పకుండా తీసుకోవాలని సూచించింది. అటు కరోనా కేసులు పెరుగుతున్న తరుణంలో కేంద్ర ఆరోగ్యశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది.

## తెలుగు భాష గొప్పతనాన్ని చాటిన
# తొలి తెలుగు ప్రజాకవి పాల్కురికి సోమనాధుడు

**ఆచార్య డాక్టర్ కొలకలూరి ఇనాక్**



ప్రసంగిస్తున్న శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, పదమశ్రీ ఆచార్య డాక్టర్ కొలకలూరి ఇనాక్

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: మహాభారతంను ఆంధ్రీకరించిన నన్నయ్యను తొలి తెలుగు కవిగా ప్రచారంలో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రాంతీయుడైన పాల్కురికి సోమనాధుడు బసవేశ్వర పురాణం స్వతంత్ర్య కావ్య రచనతో మొదటి తెలుగు కవిగా గుర్తింపు పొందారని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, పదమశ్రీ ఆచార్య డాక్టర్ కొలకలూరి ఇనాక్ అన్నారు. తెలుగు భాష గొప్పతనాన్ని, ప్రాధాన్యాన్ని చెప్పిన తొలి తెలుగు ప్రజాకవి పాల్కురికి సోమనాధుడు అనితెలుగు, కన్నడ, సంస్కృత భాషలో పండితుడు పాల్కురికి సోమనాధుడు యాదిలో కార్యక్రమం మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ తెలుగు, కన్నడ, సంస్కృత, మరాఠీ భాషా పదాలను యథేచ్ఛగా తన రచనలో ఉపయోగించిన బహుభాషా కోవిదుడు అని అన్నారు. తెలుగులో 'మణిప్రవాళ శైలి'ని వాడిన తొలి కవి అని అన్నారు. భాషలలో పండితుడు పాల్కురికి సోమనాధుడు అని అన్నారు. శివకవి యుగానికి చెందిన తెలుగు కవి అని, ఈ యుగానికి చెందిన 'శివకవి త్రయం'లో ముగ్గురు ముఖ్యకవులలో సోమనాధుడు ఒకరని, మిగితా ఇద్దరు మల్లికార్జున పండితారాధ్యుడు, నన్నెచోడుడు అని అన్నారు. అప్పటి ఇతర శివకవులు తమ రచనలలో బ్రాహ్మణులను గౌరవంగా ప్రస్తావించేవారు అని అన్నారు. దేశి సంప్రదాయంలో రచనలు చేసిన మొట్టమొదటి కవి పాల్కురికి సోమనాధుడు అని, తెలుగులో స్వతంత్ర కావ్యాన్ని రాసిన తొలికవి అని అన్నారు. బసవేశ్వరుని చరిత్రను పురాణంగా నిర్మించి ద్విపదకు కావ్య గౌరవం కలిగించిన శైవకవి అని అన్నారు. బసవపురాణము, అనుభవసారము, బసవోదాహరణము, వృషాధిప శతకము, చతుర్వేదసారము,చెన్నమల్లు సీసములు మొదలైన సాహితీ ప్రక్రియలకు ఆద్యుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ న్యాయమూర్తి జస్టిస్ బూర్గుల మధుసూదన్, ప్రముఖ కవి మిద్దే సురేశ్, గానసభ పాలకమండలి సభ్యురాలు భమిడి ఉష తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సూపర్ కార్ల ప్రదర్శన

**వాచ్‌పీఎస్‌లో సందడి చేసిన పూర్వ విధ్యార్థులు**

**ప్రధాని నరేంద్రమోదీ, ప్రతి పక్షనేత రాహుల్ గాంధీ వేషధారణలతో చర్చలతో అలరించిన విద్యార్థులు**





శతాబ్ది ఉత్సవాల ముగింపులో పాల్గొన్న హైదరాబాద్ పబ్లిక్ స్కూలు పూర్వ విద్యార్థులు

బేగంపేట డిసెంబరు 26,ప్రభాతవార్త : బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు ఆద్యంతం సందడిగా సాగాయి. మంగళ వారం హెచ్ పీ ఎస్ ఆవరణలో విభిన్న మైన కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా పూర్వ విద్యార్థుల కలయికగా స్టార్ట్ ఎక్స్‌వేదికను ప్రారంభించారు. ఈ పాఠశాలలో విధ్యను అభ్యసించి వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతలు సంపాదిం చుకుంటున్న పూర్వ విద్యార్థులు స్టార్ట్ ఎక్స్ వేదిక ద్వారా అవసరమైన రంగాల్లో చేయూత నిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పూర్వ విద్యార్థులతో కలిసి ఏర్పాటు చేసిన హెచ్ పీ ఎస్ స్టార్ట్ ఎక్స్ వేదిక ద్వారా ఆయా అంశాల్లో ప్యానల్ చర్చలను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన యూట్యూబ్ ఎండీ ఇషాన్ ఛటర్జీ,అన్నపూర్ణ స్టూడియోస్ సీఈఓ సుప్రియ యార్లగడ్డ, సినీ దర్శకులు నాగ్ అశ్విన్, తమడా మీడియా సీఈఓ రాహుల్ తమడా, సినీ నటులు రాణా దగ్గుబాటి, సతీష్ ముమ్మారెడ్డి, దర్శక నిర్మాణ ప్రణవ్ పింగ్లే తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన సూపర్ కార్ల ప్రదర్శన ఆకట్టుకుంది. 12 సూపర్ కార్లను ఇక్కడ ప్రదర్శనలో ఉంచారు. ఇందులో ల్యాంబోర్గిని, పార్శే. ఫెరారీ, బీఎండబ్ల్యూ వంటి కార్లు చోటు సంపాదించాయి. ఈ సందర్భంగా లైవ్ సంగీతం, మ్యూజిక్ షో, హ్యాస కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనల వంటి కార్యక్రమాలతో కార్నివాల్ సందడిగా మారింది. ఈ సందర్భంగా హెచ్‌పీఎస్ విద్యార్థులు నిర్వహించిన యూత్ పార్లమెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిల్చింది. పార్లమెంట్ మాదిరిగానే ఏర్పాటు చేసిన వేదిక ద్వారా ప్రధాని నరేంద్రమోదీ,ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ ,ఇతర ఎంపీల వేషధారణలతో వాడి వేడిగా ప్రస్తుతం ఉన్న సమస్యలపై విద్యార్థులు చర్చలు సాగించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీఎస్ సొసైటీ అధ్యక్షులు గుస్తీ జే నోరియా, ఉపాధ్యక్షులు ఫయాజ్ ఖాన్,ప్రిన్సిపాల్ స్కంద్ బాలీ, రిజిస్ట్రార్ కల్నల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారికి
# బెదరింపు కాల్

**కోటి రూపాయలు ఇస్తే ప్రాణాలతో వదిలేస్తామని హెచ్చరిక**

హైదరాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త : ఓ వ్యాపారికి గుర్తు తెలియని వ్యక్తి నుండి బెదిరింపు కాల్ వచ్చాయి. కోటి రూపాయలు ఇస్తే ప్రాణాలతో వదిలేస్తామని హెచ్చరిస్తున్నాడు. నిన్ను హత్య చేయడానికి కొందరు రూ. 50లక్షలు ఆఫర్ చేశారు. నువ్వు కోటి రూపాయలు ఇస్తే నిను ్న ప్రాణాలతో వదిలేస్తాను అంటూ ఓ వ్యాపారికి గుర్తు తెలియని ఫోన్ నెంబర్ నుంచి ఫోన్ కాల్ తనకు వచ్చిందని, తనకు ప్రాణ హాని ఉందని రాజేంద్రనగర్ పోలీసులను సామ దామోదర్‌రెడ్డి ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు ఫోన్ నెంబర్ ఆధారంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## పెండింగ్
# ట్రాఫిక్ చలాన్ల రాయితీ

**జీవో విడుదల చేసిన ప్రభుత్వం**

హైదరాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త: పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల రాయితీకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మంగళవారం జీవోను జారీ చేసింది. పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై ఆయా వాహనాలపై 60శాతం నుంచి 90 శాతం వరకు రాయితీని కల్పిస్తున్నట్లు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం రాష్ట్ర రవాణా రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి కెఎస్. శ్రీనివాసరాజు పేరుతో ఉత్తర్వులు జారీ చేసింది. ద్విచక్రవాహనాలైన ఆటోలపై 80శాతం, ఆర్టీసి బస్సులపై 90శాతం, కార్లు, హెవీ వెహికిల్స్‌పై 60శాతం రాయితీ కల్పిస్తున్నట్లుప్రభుత్వం జీవోలో పేర్కొంది. ఈ రాయితీ మంగళవారం 2023 నుంచి 2024 జనవరి 10వ తేదీ వరకు అమలులో ఉండనుంది. ఈ రాయితీతో వాహనదారులు పెద్దఎత్తున తమ పెండింగ్ చలాన్లను చెల్లించే అవకాశాలున్నాయి. దీంతో ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరుతుందని భావిస్తున్నారు.

## ఆయోధ్య రామమందిరంలో
# ప్రాణప్రతిష్ట పూజిత అక్షింతల ఊరేగింపు మహోత్సవం



చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: ఆయోధ్య రామమందిరంలో ప్రాణప్రతిష్ట పూజిత అక్షింతల ఊరేగింపు మహోత్సవ వేడుకలు మంగళవారం బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ ఆధ్వర్యంలో వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, సీనియర్ బిజెపి నేతలు శ్రీకాంత్, చిన్న, ఉమేశ్, ఆకుల సురేందర్, నర్సింహా, సంఘపరివార్ కార్యకర్తలు వెంకటరమణ, రామారావు, రాజేశ్వర్‌రావు, సాయి, ఆదిత్య, శివరతన్ తదితరులు దేవాలయం అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినయకుమార్ మాట్లాడుతూ త్వరలోనే పవిత్రమైన శ్రీరాములవారి అక్షింతలు ప్రతి ఒక్కరికి అందే విధంగా ప్రణాళికలను సిద్దం చేసినట్లు వివరించారు. గడప, గడపకు చేరేందుకు సంఘపరివార్ కార్యకర్తలు అందుబాటులో ఉంచారని అన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు

చార్మినార్, డిసెంబరు 26 ప్రభాతవార్త : హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి,రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ను పాతబస్తీ బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శాలువ కప్పి పులిపాటి రాజేష్ కుమార్ సన్మానించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రాజేష్ కుమార్ బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గురించి వివరించారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ డిసెంబరు నెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు గ్యారంటీల ఫారం సీ ్వకరణ కేంద్రాలలో పాతబస్తీకి చెందిన నాయకులు,కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని కోరారు.

## ధర్మకర్తలు అలయ అభివృద్ధికి పాటుపడాలి : తలసాని శ్రీనివాస్ యాదవ్



గణేష్ దేవాలయం అధ్వర్యంలో నిర్వహించిన 2024 క్యాలెండర్‌ను అవిష్కరించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 26 ప్రభాతవార్త: ధర్మకర్తలు అలయ అభివృద్ధికి పాటుపడాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలోని శ్రీగణేష్ దేవాలయం అధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో అలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిందన్నారు. అలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అ సౌకర్యం కలుగకుండా పాలక మండలి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అలయ చైర్మన్ ఓదెల సత్య నారాయణ, మెంబర్లు వినోద్, అశోక్, వజీర్ మోహన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ఆలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం



బేగంబజార్, డిసెంబర్ 26ప్రభాతవార్త: స్వామి వివేకనందనగర్ కనకదుర్గమ్మ దేవాలయం చైర్మన్, మణికంఠ ఆశ్రమం, ఓం సాయి భజన మండలి వ్యవస్థాపకులు దివంగత ఎం.కిషన్ జ్ఞాపకార్థం అయ్యప్ప స్వాములకు ఆలయంలో అన్నదానం చేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కనకదుర్గమ్మ అమ్మవారికి, అయ్యప్పస్వామికి ఆలయ పూజారి సంతోషచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దివంగత ఎం.కిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి ప్రతినిధి శ్వేత మాట్లాడుతూ తన తండ్రి ఎం.కిషన్ ఆశయ సాధన కొరకు కృషి చేస్తానన్నారు. ప్రతియేటా నిర్వహించే భోనాల ఉత్సవాలు, దసర నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అందరికి సహాయ సహకారాలను తీసుకుని ముందుకు వెళ్లనున్నట్లు చెప్పారు. కార్తీకమాసంలో అయ్యప్ప స్వామి మాల ధరించి దీక్షా చేపట్టే స్వాములకు ఏవిధంగా సేవా కార్యక్రమాలు చేపట్టే వారు. అదేవిధంగా తాను కూడా ప్రతి యేటా స్వాములకు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షులు ఎంపి.సదానంద్, ఆలయకమిటి అధ్యక్షులు పి.నాగేష్, కార్యదర్శి పి.మహేందర్, నవయువకులు కేతాన్, మిర్చి, మణికంఠ ఆశ్రమం స్వాములు ప్రవీణ్‌గురుస్వామి, సిద్దు, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

## లాలాపేట్‌లో నేడు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



వివరాలను వెల్లడిస్తున్న బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి

తార్నాక, డిసెంబర్ 26 ప్రభాతవార్త: బిజేపీ సికింద్రాబాద్ అసెంబ్లీ ఆధ్వర్యంలో లాలాపేట్ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని బుధవారం ఉదయం నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి పేర్కొన్నారు. ఈ మేరకు మేకల సారంగపాణి నాయకులు, కార్యకర్తలతో కలిసి లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్ వద్ద మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీసువచ్చిన వివిద సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహణ పెంచేందుకు వికసిత్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. సంక్షేమ ఫథకాలైన ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఉచిత గ్యాస్ కనెక్షన్లతో పాటు వివిద పథకాలను అర్హులైన వారికి అప్పటికప్పుడే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే వారు వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఙప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డీనేటర్ సుక్క గణేష్ ముదిరాజ్, నాయకులు వెంకటేష్ గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, పోచయ్య యాదవ్, రాము వర్మ, భిక్షపతి యాదవ్, రామకృష్ణ, శ్రీనివాస్ చారి, ఆకుల శ్రీనివాస్, జమ్మికుంట వేణు, కృష్ణమూర్తి, అయ్యప్ప రెడ్డి, అజయ్, గోవర్ధన్, మహేష్, ప్రమోద్, ఉపేందర్ యాదవ్, కరుణాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



కార్యక్రమంలో పాల్గొన్న కామాటిపుర ఇన్‌స్పెక్టర్ కమలా కుమార్, అశ్రిత హోం కోఆర్డినేటర్ పర్వతాలు

చార్మినార్, డిసెంబరు 26 ప్రభాతవార్త : బాలికలు కష్టపడి చదవటంతో పాటు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కామాటిపుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కమలా కుమార్ అన్నారు. అశ్రిత కమ్యూనిటీ కేర్ ప్రోగ్రాంలో భాగంగా పాతబస్తీ దూద్ బౌలిలోని అశ్రిత హోంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అశ్రిత హోం చిన్నారుల తల్లిదండ్రులకు ఉచితంగా రేషన్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐ కమలా కుమార్ మాట్లాడుతూ బాలికలు మంచి క్రమశిక్షణతో చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన తెలియజేశారు. టిడిపి నాయకులు బి.శ్యాంసుందర్, కమ్యూనిటీ బెస్ట్ కేర్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ వి.పర్వతాలతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ మహేంద్ర సంఘం అధ్యక్షుడిగా రేషం మల్లేష్

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ మహేంద్ర సంఘం అధ్యక్షుడిగా బిఆర్ఎస్ సీనియర్ నేత రేషం మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బాగ్‌లింగంపల్లిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రేషం మల్లేష్‌ను వివిఎస్టీ వర్కర్స్‌యూనియన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా సత్కరించి అభినందించారు. మొదటిసారిగా సంఘానికి అధ్యక్షుడిగా ముషీరాబాద్ నుంచి ఎన్నిక కావడం విశేషం. మహేంద్ర సంఘం అభివృద్ధికి రేషం మల్లేష్ ఎంతో కృషి చేశారని, ఆయన చేసిన కృషి ఫలితంగానే నగర అధ్యక్షుడిగా రాష్ట్ర నాయకత్వం ఎంపిక చేసిందని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, కల్వగోపి, బాలరాజ్‌గౌడ్, రమేశ్, సత్యనారాయణ, వెంకటేశ్, రాజేశ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## గోపన్‌పల్లిలో అక్రమ నిర్మాణాలు నేలమట్టం



అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

గచ్చిబౌలి, డిసెంబరు 26 ప్రభాతవార్త : హైటెక్ మండలం శేరిలింగంపల్లిలో కబ్జా కట్టడాలపై అధికారులు చర్యలు చేపట్టారు. మండల పరిధిలోని గోపన్‌పల్లిలో అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను మంగళవారం కూల్చివేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్‌పల్లి సర్వే నెంబరు 34లో గల ప్రభుత్వ స్థలంలో గతకొంత కాలంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి పలువురు గదులు, తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయమై సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు అక్రమ కట్టడాల మీద చర్యలకు ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాము అధ్వర్యంలో మంగళవారం సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. సర్వే నెంబరు 34 పరిధిలో గోపన్‌పల్లి రంగనాథ స్వామి దేవాలయం గుట్టను ఆక్రమించి చేపట్టిన 5 గదులను, పాక్షిక నిర్మాణాలను, పలు బేస్‌మెంట్లు, ప్రహరీగోడలను నేలమట్టం చేశారు. జెసిబి సహాయంతో ప్రభుత్వ స్థలంలో వెలసిన కట్టడాలను మొత్తం కూల్చివేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాము మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. సర్వే నెంబరు 34లో చేపట్టిన నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు ప్రభుత్వ స్థలం సూచించే బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని, మరోసారి సదరు స్థలం కబ్జాకు పాల్పడితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇందిరమ్మ రాజ్యంలో అందరికి న్యాయం జరుగుతుంది: మల్లు రవి



మల్లు రవిని సత్కరిస్తున్న చొప్పరి బాలకృష్ణ

సైఫాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త: గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేసిన వారికి ఇందిరమ్మ రాజ్యంలో ప్రాధాన్యత లభిస్తుందని టి-పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తోడ్పాటు ఇచ్చిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రజా సంఘాలకు చెందిన నాయకులకు ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి తగిన గుర్తింపు ఇస్తారని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా మంగళవారం పీపుల్స్ ఎడ్యుకేషన్ హాల్‌లో తనకు జరిగిన అభినందన సభలో మల్లు రవి ప్రసంగించారు. ఈ సభకు ఆర్‌పిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ చొప్పరి బాలకృష్ణ అధ్యక్షత వహించారు. మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిస్తుందన్నారు. ఆల్ ఇండియా రాష్ట్రీయ దళిత సేన జాతీయ ఛైర్మన్, సీనియర్ జర్నలిస్టు జె.బి.రాజు, ఆర్‌పిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.మహేష్‌బాబు మాట్లాడుతూ నియంతపాలనపై యుద్ధభేరీ మ్రోగించిన ఆర్‌పిఐ, ఇండియన్ ప్రజా కాంగ్రెస్‌లను అభినందించారు.

ఐపిసి అధ్యక్షుడు డాక్టర్ కె.బి.శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోల్లపల్లి దయానందరావు, దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు గంటా మల్లేష్, మహిళా విమోచన సమితి అధ్యక్షురాలు చిత్రా శేఖరన్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం మల్లు రవి అన్ని వర్గాలను, పార్టీలను, కార్మిక సంఘాలను ఏకం చేసి విజయపథంలో నడించారని కొనియాడారు. బాలకృష్ణ మాట్లాడుతూ ఆర్‌పిఐ 65 నియోజకవర్గాలలో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తోడ్పడిందన్నారు. మల్లు పిలుపుపై తామంతా అన్ని సామాజిక వర్గాలను సమీకరించి నియంత పాలనకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని, లౌకికవాదం తెలియజేడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్ భాషా, సుజీగౌడ్, కె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర్య సాధనలో సిపిఐ చేసిన పోరాటాలు అమోఘం

**సిపిఐ జిల్లా నాయకులు పుస్తకాల నర్సింగ్‌రావ్**



నార్సింగి మున్సిపాలిటీలో సిపిఐ పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను జరుపుకుంటున్న ఆ పార్టీ నాయకులు

నార్సింగి, డిసెంబర్ 26 ప్రభాతవార్త : దేశ స్వాతంత్ర్య సాధన కోసం సిపిఐ చేసిన పోరాటాలు అమోఘమని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు పుస్తకాల నర్సింగ్‌రావ్ పేర్కొన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపల్ పరిధిలో సిపిఐ 99.వ, ఆవిర్భావ వేడుకలు సీనియర్ నాయకులు శంకరయ్య, ఎస్.మల్లేష్‌ల నాయకత్వంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సింగ్ రావ్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 26.డిసెంబర్ 1925.లో సిపిఐ పార్టీని ప్రారంభించడం జరిగిందని, భారతదేశానికి స్వాతంత్ర్యంను తీసుకు రావడమే ధ్యేయంగా సిపిఐ పని చేసిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం సమ సమాజ స్థాపన కోసం, పీడిత ప్రజలు, కార్మికులు, కర్షకుల పక్షాన నిలబడి అధికార పార్టీని నిలదీస్తుందన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేసిందని గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాలు చేసిన అనేకమంది సిపిఐ నాయకులు అధికార పార్టీ నాయకుల దాష్టికానికి బలైయ్యారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4.వేల మంది కమ్యూనిస్టు కార్యకర్తలు తమ ప్రాణాలను వదిలి, నిజాం నిరంకుశ పాలనకు అంతం పలికారన్నారు. దేశంలో ఎన్ని పార్టీలు వచ్చినా ప్రజల తరపున పోరాడేది మానరతం ఎర్ర జెండాలున్న కమ్యూనిస్టులు మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాబురావు, స్వామి, సురేష్, శ్రీను, బిఒపతి, రమేష్, నరేష్, నర్సింలు, రాఘవేంద్రరావ్, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 26, ప్రభాతవార్త : నూతనంగా నిర్మిస్తున్న దేవాలయం అభివృద్ధికి తనవంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. ఫతేనగర్ డివిజన్ బిజెపి భరోసాయాత్ర (పాదయాత్ర) నిర్వహించిన సమయంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇచ్చిన హామీలో భాగంగా స్థానికుల ఆధ్వర్యంలో చేపడుతున్న షెడ్డు నిర్మాణ పనులను మంగళవారం రాజేశ్వర రావు పరిశీలించారు. నిర్మాణ పనులు, దేవాలయంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. దేవాలయానికి ఎల్లప్పుడు తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నాగేష్, సాయిలు యాదవ్, విజయ్ భాస్కర్‌రెడ్డి, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్, మల్లేష్, శివరెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప శరణుఘోషతో మారుమ్రోగిన బాగ్‌లింగంపల్లి

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: స్వామి అయ్యప్ప శరణుఘోషతో మంగళవారం బాగ్‌లింగంపల్లి ప్రాంతం మారుమ్రోగింది. ప్రకాశ్ గురుస్వామి, మణికంఠ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన స్వామి అయ్యప్ప పడిపూజా కార్యక్రమం భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వాములను అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో చండీ హోమం

బేగంపేట డిసెంబరు 26, ప్రభాతవార్త : సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం చండీ హోమం నిర్వహించారు. ఉదయం గం 9.30నిలకు చండీ హోమం ప్రారంభమైంది. చండీ హోమం వేద పండితులు వేణుమాధవ శర్మ నేతృత్వంలో ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ హోమం కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు మెంబర్లు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సారస్వత పరిషత్తు బాలలకథా సంకలనాలకు కథలు ఆహ్వానం

నాంపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త : తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రతిష్టాత్మకంగా వెలువరిస్తున్న బాల సారస్వతం బాలసాహిత్య పరంపరలో త్వరలో ప్రచురించనున్న బాలలకథాసంకలనాల కోసం కథలను ఆహ్వానిస్తున్నట్లు పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య పత్రికా ప్రకటనలో కోరారు. బాలల మూర్తిమత్వ వికాసం, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ బాంధవ్యాలు, మానవతా, నైతిక విలువలు, శాస్త్రీయ దృక్పథం, మాతృభాషా సంస్కృతులపట్ల అభిమానం వంటి అంశాలు కథావస్తువుగా ఎ4 సైజులో ఒకటిన్నర పేజీకి మించకుండా టైప్‌చేసి పంపాలి. సొంత రచన, కొత్త కథ అయి ఉండాలి. అత్యంత సరళమైనశైలిలో ప్రామాణిక భాషలో వ్రాయాలి. ఒకరు ఒకటికంటే ఎక్కువ కథలు పంపవచ్చునని, కథపై పేరు, చిరునామా వ్రాయవద్దని, ఉత్తమ కథలకు బహుమతులుంటాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బసవతారకం ఆసుపత్రి సిఈవోగా డా. కూరపాటి కృష్ణయ్య



డా.కురుపాటి కృష్ణయ్యను అభినందిస్తున్న చైర్మన్ నందమూరి బాలకృష్ణ, ట్రస్ట్‌సభ్యులు

హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నూతన ముఖ్యకార్యనిర్వాహణాధికారి(సిఈవో)గా డా.కూరపాటి కృష్ణయ్య నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం ఆసుపత్రిలో చైర్మన్ నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా 40ఏళ్లపాటు వైద్యరంగంలో ఎంతో అనుభవజ్ఞుడుగా పేరెన్నిక కలిగిన అర్థోపెడిక్ సర్జన్ డా.కె.కృష్ణయ్య గతంలో మెడిసిటి సిఈవోగా పనిచేశారు. ఈసందర్భంగా బాధ్యతలు స్వీకరించిన డా.కృష్ణయ్యను చైర్మన్ నందమూరి బాలకృష్ణ నేతృత్వంలోని ట్రస్టుబోర్డు సభ్యులు ఆహ్వానిస్తూ ఆరోగ్యసేవల రంగంలో ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జెఎస్ఆర్ ప్రసాద్, ఎం.భరత్, డా.నోరి దత్తాత్రేయ, ఆ.పోలవరపు రాఘవారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఫెయిత్ బాప్టిస్టు చర్చి ఆన్వల్ స్పోర్ట్స్ వేడుక



క్రీడా పోటీల్లో పాల్గొన్న ఫెయిత్ బాప్టిస్ట్ చర్చ్ సభ్యులు

తార్నాక, డిసెంబర్ 26 ప్రభాతవార్త: తార్నాకలోని ఫెయిత్ బాప్టిస్టు చర్చి ఆధ్వర్యంలో మంగళవారం లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో క్రిస్మస్ సందర్భంగా ఆన్వల్ స్పోర్ట్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ స్పోర్ట్స్ సంద్భరంగా క్రికెట్, వాలిబాల్, ఖోఖో, లెమన్ స్పూన్‌తో పాటు నిర్వహించిన వివిద రకాల పోటీలల్లో చర్చిప్రతినిధులు ఎంతో ఉత్సాహంగా ఆడారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా క్రిస్మస్ తరువాత రోజున క్రీడలను నిర్వహిస్తామని చెప్పారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి జనవరి 1న భహుమతులను అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు దయానంద్, ప్రశాంత్, విజయ్, ముఖ్య కార్యనిర్వాహకురాలు టీనా ప్రశాంత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పద్యనాటకానికి జవసత్వాలు నింపాలి : మండలి బుద్ధప్రసాద్



ఆనంద్‌కు స్వర్ణకంకణ సత్కారం గావిస్తున్న బుద్ధప్రసాద్, అంజనేయరెడ్డి

రవీంద్రభారతి, డిసెంబరు 26 ప్రభాతవార్త : అమెరికాలో తెలుగుభాష, సంస్కృతి, కళల పరిరక్షణకు విశేష కృషిచేస్తున్న డా. కూచిభొట్ల ఆనంద్‌కు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఘనంగా ఆత్మీయ స్వర్ణకంకణ సత్కారం ప్రముఖుల చేతులమీదుగా గావించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో గుమ్మడి గోపాలకృష్ణ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవ వేడుకను పురస్కరించుకొని ముందుగా శ్రీసత్యసాయి కళానికేతన్, హైదరాబాద్ సమర్పణలో డిజిటల్ టెక్నాలజీతో శ్రీనాథుడు పద్యనాటకం 108వ ప్రదర్శన ఆకెళ్ళ రచన, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ శ్రీనాథుడుగా, డా. కూచిభొట్ల ఆనంద్ ప్రౌఢ దేవరాయలు ముఖ్యపాత్రల్లో అద్భుతంగా పోషించగా విచ్చేసి అశేష నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులను ఎంతగానో అలరించి మంత్రముగ్ధులను చేసింది. ప్రదర్శనానంతరం చెన్నూరి ఆంజనేయరెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపి పూర్వ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్ విశిష్ట అతిథులు ఎల్వీ సుబ్రహ్మణ్యం, డా. కె.కృష్ణయ్య, డా. మూల్పూరి వెంకటరావు, అరవా రామకృష్ణ, డా. మహ్మద్‌రఫీ, డా. కళాజనార్దనమూర్తి, దైవజ్ఞశర్మ, ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, వి.సతీష్ తదితరులతో కలిసి డా. కూచిభొట్ల ఆనంద్‌కు స్వర్ణకంకణధారణ కావించి ఘనంగా ఆత్మీయసత్కారం చేసి మాట్లాడుతూ మారుతున్న సాంకేతికత ను పుణికిపుచ్చుకొంటూ పద్యనాటకరంగంలో ఆధునీకరిం చాల్సిన అవసరముందని, గుమ్మడి గోపాలకృష్ణ ఆదిశగా ప్రదర్శనలు కావించడం హర్షదాయకమని కొనియాడారు. చివరిగా ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన నిరుపేద వృద్ధకళాకారులు పలువురికి ఒక్కొక్కరికి 10వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు.

## అయ్యప్పస్వాములకు నిత్య ఆల్పాహారం

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని ఎస్సార్టీ నల్లపోచమ్మ శ్రీ ఉప్పలమ్మ దేవాలయంలో బందారు గురుస్వామి ఆధ్వర్యంలో మంగళవారం అయ్యప్పస్వాములకు నిత్య ఆల్పాహారం ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ హాజరై ప్రారంభించి ప్రసంగించారు. డిసెంబరు 22న ప్రారంభమైన ఈ కార్యక్రమం 31వ తేదీ వరకు ప్రతిరోజు రాత్రి ఎనిమిదిన్నర గంటల నుంచి పదిన్నర గంటల వరకు కొనసాగుతుందన్నారు. అయ్యప్ప స్వాములంతా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, నేతలు సిహెచ్.యాదగిరి, బాలమురళీ, వై.యాదగిరి, సిద్దార్థ, సాయికృష్ణ, వెంకటేశ్, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల చెంతకు కిడ్నాపైన చిన్నారి

**పద్దెనిమిది నెలల చిన్నారిని కిడ్నాప్ చేసిన తల్లి, కూతురు అరెస్ట్**



చిన్నారిని కటుంబ సభ్యులకు అప్పగిస్తున్న దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య

చార్మినార్, డిసెంబరు 26 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ కిషన్‌బాగ్ పార్కు ఆవరణలో 18 నెలల చిన్నారిని కిడ్నాప్ చేసిన తల్లితో పాటు కూతురిని బహదూర్‌పుర పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. కిడ్నాప్ జరిగిన కొద్ది గంటల వ్యవధిలోనే పోలీసులు కిడ్నాప్‌కు గురైన చిన్నారిని తిరిగి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య, ఫలక్‌నుమా ఎసిపి సుధాకర్‌తో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. లంగర్ హౌస్ ప్రాంతానికి చెందిన ఫర్వీన్, షఫీక్‌లు భార్యా భర్తలు. కాగా సోమవారం ఫర్వీన్ తన 18 నెలల కుమార్తె సాల్వియాతో కలిసి కిషన్‌బాగ్‌లో ఉంటున్న తల్లి వద్దకు వచ్చింది. మధ్యాహ్నాం మూడు గంటల సమయంలో ఫర్వీన్ మరి కొంత మందితో కలిసి కిసన్‌బాగ్ పార్కును తిలకించటానికి వచ్చింది. షర్వీన్ పార్కు ప్రవేశ టిక్కెట్ తీసుకోవటానికి వెళ్లింది, తిరిగి వచ్చి చూడగా తన కుమార్తె సాల్వియా కనిపించ లేదు. కాగా పాతబస్తీ కిషన్‌బాగ్‌లోని మహమూద్‌నగర్‌కు చెందిన నసీం బేగం కూతురైన అయేషాబేగంకు నవాబ్ సాహెబ్‌కుంటకు చెందిన ఓ వ్యక్తితో 2012లో వివాహం జరిగింది. సంతానం లేకపోవటంతో అయేషా బేగం ఎవరినైనా పిల్లలను పెంచుకుందామన్న విషయాన్ని తల్లి నసీంబేగంతో చెపి ంది. ఫర్వీన్ పార్కు టిక్కెట్ తీసుకోవటానికి వెళ్లిన సమయంలో నసీం బేగం పద్దెనిమిది నెలలు చిన్నారిని అక్కడ నుంచి తీసుకుని తన కూతురికి అప్పగించింది. రాత్రి ఏడు గంటల సమయంలో సాల్వియా కనిపించటం లేదంటూ ఫర్వీన్ కుటుంబ సభ్యులు బహదూర్‌పుర పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులు సిసి కెమెరాలు ఆధారంగా పాతబస్తీ తాడ్‌బన్ చౌరస్తా వద్ద సోమవారం రాత్రి బాలికను కిడ్నాప్ చేసిన నసీం బేగం, అయేషా బేగంలను అదుపులోకి తీసుకున్నారు. తల్లీ కూతురు వద్ద నుంచి పోలీసులు పద్దెనిమిది నెలల చిన్నారిని స్వాధీనం చేసుకుని ఫర్వీన్ కుటుంబ సభ్యులకు అప్పగించారు. బహదూర్‌పుర పోలీసులు బాలికను కిడ్నాప్ చేసిన తల్లి నసీం బేగం, కూతురు అయేషాబేగంను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఫిర్యాదు అంద జేసిన నాలుగు గంటల వ్యవధిలోనే కిడ్నాప్ కేసును చేధించినందుకు దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య బహదూర్‌పుర డిఐ శ్రీశైలం, ఎస్ఐ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది నాగరాజు, రాఘవేంద్ర, శ్రావణ్ కుమార్‌లను అభినందించారు. ఈ సందర్భంగా దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య మాట్లాడుతూ తల్లిదండ్రులు బయటకు వెళ్లే సమయంలో తమ పిల్లలను జాగ్రత్తగా చూసు కోవాలని కోరారు. బహదూర్‌పుర పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## స్వామి వారిని వేడుకుంటే కోర్కెలు నెరవేరుతాయి


సుబ్రమణ్య స్వామి దేవాలయంలో ఘనంగా దత్తజయంతి వేడుకలు

కంటోన్మెంట్,డిసెంబర్ 26 ప్రభాతవార్త: భగవంతుడిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరడంతో పాటు మంచి జరుగుతుందని సుబ్రమణ్య స్వామి దేవాలయం చైర్మన్ సి.సంతోష్ యాదవ్, ఈఓ అరుణ కుమారిలు తెలిపారు. శ్రీ దత్త జయంతి మహోత్స వాలను పురస్కరించుకొని మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో నిర్వహించిన వేడుకలకు భక్తులు పెద్ద ఎసంఖ్యలో తరలివచ్చి బాబాను దర్శించుకున్నారు. ఉదయం దత్త సాయి అభిషేకం, హోమం, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం రథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు చొల్లేటి రమేశ్, గుజ నాగేందర్ యాదవ్, పద్మజా, భాఎస్కర్, నర్సింగ్‌రావ్, ఎక్స్ అఫిసియో మెంబర్ టీ.రాజేశ్వర్మ, ఎసాయిబాబా అలయం అర్చకులు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఎసందర్భంగా ముంత ఎసందీప్,ఎస్వాతీల అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు


అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే లాస్య నందిత తదితరులు

కంటోన్మెంట్,డిసెంబర్ 26 ప్రభాతవార్త: అయ్యప్పఎస్వామి వారిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాఎస్య నందిత తెలిపారు. మంగళవారం 5వ వార్డు కాకగూడ, 4వ వార్డు మారేడ్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ వేడుకలకు అమె ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పంచామృతాభిషేకం, 18 మెట్ల పూజలు, స్వామి వారికి తీర్థప్రసాదాలు ఎస్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తేలుకుంట సతీష్‌గుప్త, పనస ఎసంతోష్, మల్లేశ్, క్రిష్ణ, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలయ అర్చకులు హేమంత్ శర్మ అధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

## ఘనంగా అయ్యప్ప మండల పూజ

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 26, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం భరత్‌నగర్ కాలనీ సాయి అయ్యప్ప దేవాలయంలో జరుగుతున్న మండల పూజా కార్యక్రమానికి ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి ఆహ్వానం ఏమరకు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ కుమార్, టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యంశ్రీరంగం, భానుప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళి క్రిష్ణ, తూము మనోజ్ కుమార్ తదితరులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అయ్యప్ప మండల పూజలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. దేవుని నామస్మరణతోనే మనిషికి ముక్తి లభిస్తుందని, భగవంతుని ధ్యానంతో మనిషి ప్రశాంతత పొందుతాడన్నారు. హరిహరపుత్ర అయ్యప్ప స్వామి అందరిని చల్లగా చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి గురుస్వామి, నాగిరెడ్డి గురుస్వామి, రామకృష్ణ స్వామి, నరేందర్ స్వామి, సత్తయ్యస్వామి, బాలు, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస స్వామి, గణపతి స్వామి, పెద్ద ఎత్తున గురుస్వాములు పాల్గొన్నారు.

## పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్



అఫ్జల్‌గంజ్,డిసెంబర్ 26ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు గాను తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ అన్నారు.మంగళవారం డివిజన్ పరిధిలోని అమ్మవారి ఆలయంలో సున్నంరాజ్ మోహన్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ కలిసిన కాంగ్రెస్ నాయకులు

శామీర్‌పేట, డిసెంబరు 26, ప్రభాతవార్త : రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగ కలిసి అభినందనలు తెలియజేశారు. మంగళవారం వారు ఆయన నివాసంకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టటం, మంత్రిగా పొన్నం ప్రభాకర్‌గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించటం పట్ల శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు కంటం కృష్ణారెడ్డి, మూడుచింతలపల్లి మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు జి.హన్మంతరెడ్డి, జిల్లా నాయకులు గోనె మహేందర్‌రెడ్డిలు పాల్గొని మంత్రికి అభినందనలు తెలియజేశారు. వీరితో పాటు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే,సిద్దిపేట్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట నర్సా రెడ్డి కూడ పాల్గొనటం జరిగింది.

## భూగర్భడ్రైనేజీ నిర్మాణంతో సమస్యకు పరిష్కారం

ఘట్‌కేసర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త: భూగర్భడ్రైనేజీ నిర్మాణంతో డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జ ంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 4వ వార్డులోని శివారెడ్డిగూడ మారుతీనగర్‌లో ఆమె భూగర్భడ్రైనేజీ నిరా ్మణ పనులను ప్రారంభించారు. మున్సిపల్ సాధారణ నిధులు రూ.10 లక్షలతో కాలనీలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బండారి అంజనేయులుతో కలిసి చైర్‌పర్సన్ కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు.

# ధర్మపరిరక్షణకు పసి వయస్సులోనే బలిదానం

## చేసిన గురువు గురుగోవింద్‌సింగ్: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కిషన్‌రెడ్డి

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త : అమీర్‌పేట్‌లోని గురుద్వార్‌ని మంగళవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ధర్మపరిరక్షణకై పసి వయసులోనే ప్రాణాలను బలిదానం చేసిన సిక్కుల 10వ గురువు, శ్రీ గురుగోవింద్ సింగ్ కుమారులైన జొరావర్ సింగ్, ఫతేసింగ్‌లను ఈ సందర్భంగా కేంద్రమంత్రి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ సిక్కు గురువు శ్రీ గురుగోవింద్‌సింగ్ కుమారులైన బాబా జోరావర్‌సింగ్ (9), బాబా ఫతేసింగ్ (6)లు ధర్మం కోసం బలిదానం అయ్యారన్నారు. వారి పెద్ద కుమారులు సైతం మొఘల్ సైన్యంతో పోరాటం చేసి ధర్మం కోసం బలిదానం కావడం జరిగిందన్నారు. చివరకు గురుగోవింద సింగ్ ఇద్దరు పుత్రులు కూడా ఔరంగజేబు సైన్యం బంధించి సిక్కు మతం నుంచి ఇస్లాం మతంలోకి మారాలని ఒత్తిడి చేయడం జరిగింది. ఇస్లాంను స్వీకరించాలి, సిక్కు మతాన్ని వదిలేయాలని అనేక రకాలుగా వేధింపులకు, దౌర్జన్యాలకు గురిచేశారు. మతంమారే ప్రసక్తే లేదని ఆ ఇద్దరు పసిపిల్లలు ఔరంగజేబుకు, మొఘల్ సైన్యానికి సవాల్ విసిరారు. చివరకు ఆ ఇద్దరు పసిపిల్లలను నిర్దాక్షిణ్యంగా ప్రాణాలతో సమాధి చేసి వారిని బలిగొన్నారు. వారి త్యాగనిరతికి డిసెంబర్ 25న ఢిల్లీలో జరిగిన కేం ద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వీరబాల్ దివాస్ నిర్వహించాలని దేశమంతా వేలాది కార్యక్రమాలను చేపడుతున్నాము. అనేక మంది మంత్రులు, ముఖ్యమంత్రులు, శాసనసభ్యులు అనేక ప్రాంతాల్లో గురుద్వా ర్‌కు వెళ్ళి శ్రద్ధాంజలి ఘటిస్తున్నారు. వీర బాలలకు నివాళుల ర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నా, గురుగోవింద్ సింగ్ చేసిన పోరాటం గురించి ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేసి వీడియోల ద్వారా వివరిస్తున్నాము. విదేశీయులతో ఆక్రమణ దారులతో పోరాటం చేసిన గురుగోవింద సింగ్, వారి తనయులను మనందరం కూడా స్మరించుకోవాలి. ఆ స్ఫూర్తితో దేశ అభివృద్ధి కోసం ముందడుగు వేయాలి. దేశ అభివృద్ధి కోసం తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ గౌడ్, ఆకుల విజయ్, అమీర్‌పేట కార్పోరేటర్ సరళ, శ్రీశైలం గౌడ్, పవన్ కుమార్, దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న అంబేద్కర్ వర్సిటీ 25వ స్నాతకోత్సవం

**ముఖ్య అతిథిగా యూజీసీ చైర్మన్ ప్రొ.ఎం.జగదీశ్ కుమార్**

**ఛాన్సలర్ హోదాలో హాజరుకానున్న గవర్నర్ డా.తమిళిసై**

**డిగ్రీ పట్టాలు పొందుతున్న 148మంది ఖైదీలు**


విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.సీతారామారావు

ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త : డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 25వ స్నాతకోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య. కె.సీతారామారావు, అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ ప్రొ.ఏవీఎన్ రెడ్డి, పరీక్షల నియంత్రణా అధికారి డా.పి.వెంకట రమణలు ప్రసంగించారు. వారు మాట్లాడుతూ ఇరవై ఐదో స్నాతకోత్సవం ఈ నెల 28న గురువారం సాయంత్రం 4గంటలకు భవనం వెంకట్రామ్ ఆడిటోరియం, విశ్వవిద్యా లయ ప్రాంగణం, జూబ్లీహిల్స్, హైదరాబాద్‌లో నిర్వహిస్తా మని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ అండ్ విశ్వవిద్యాలయ కులపతి డా.తమిళిసై ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఎం.ఫిల్, పిహెచ్‌డి పట్టాలను, ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బంగారు పతకాలు, పుస్తక బహుమతులను అందించనున్నట్లు వివరించారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యుజిసి చైర్మన్ ప్రొ.ఎం.జగదీష్ కుమార్ హాజరై స్నాతకోత్సవ ప్రసంగం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ స్నాతకోత్సవంలో 31,729 మంది అభ్యర్థులు తమ డిగ్రీలు / డిప్లొమాలు / సర్టిఫికెట్లు పొందనున్నట్లు వివరించారు.

**25వ స్నాతకోత్సవం ముఖ్య అంశాలు..**

స్నాతకోత్సవంలో సర్టిఫికెట్లు పొందనున్న విద్య 20,972, పీజీలో 10,757మంది సర్టిఫికెట్స్ అందుకోనున్నారు. మొత్తం 148 మంది వివిధ జైళ్లలో అభ్యసించిన ఖైదీ అభ్యర్థులు డిగ్రీలు పట్టాలు పొందనున్నారు. డిగ్రీలో ఒక ఖైదీ గోల్డ్ మెడల్ లండ్ బుక్ ప్రైజ్ అందుకో నున్నారు. మరో ఖైదీ పీజీలో బంగారు పతకం అందుకోనున్నారు. యూజీలో 10మంది మహిళ ఖైదీలు, 116 మంది పురుష ఖైదీలు తమ డిగ్రీ పట్టాలు పొందనున్నారు. పీజీలో ఒక మహిళ ఖైదీ, 21మంది పురుష ఖైదీలు తమ డిగ్రీ సర్టిఫికెట్లను అందుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు. భారతదేశంలోనే మొట్టమొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయం డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, 1982లో స్థాపించబడిందని భారతదేశంలో దూరవిద్యకు ఆధ్యుడు (డోయెన్) ప్రొ.జి.రామ్‌రెడ్డి 1982 నుండి 1985 వరకు విశ్వ విద్యాలయం వ్యవస్థాపక ఉపకులపతిగా ఉన్నారని వివరించారు. భారతదేశంలోని అనేక సార్వత్రిక విశ్వవిద్యాల యాలకు మార్గదర్శి డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 1983లో 6,321 విద్యార్థులతో, 26 అధ్యయన కేంద్రాలతో ప్రారంభమై, తెలుగు రాష్ట్రాలలో ప్రస్తుతం 179 అధ్యయన కేంద్రాలను కలిగి ఉందని ఇందులో 23 ఆర్సిసి ఉన్నాయని, రెండు రాష్ట్రాల్లోని జైలు ఖైదీల విద్యా అవసరాలను తీర్చడానికి విశ్వవిద్యాలయం సెంట్రల్ జైలు - చర్లపల్లి, వరంగల్, రాజమండ్రి, నెల్లూరు, కడపలో ప్రత్యేకమైన అధ్యయన కేంద్రాలను కలిగి ఉందని తెలిపారు. దేశ రక్షణలో పాలు పంచుకునే సైనికులకు ప్రత్యేకంగా సికింద్రాబాద్ ఏఓసీ సెంటర్‌లో అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం గర్వంగా ఉందని ప్రొ.సీతారామారావు వెల్లడించారు.

# పేదల హక్కుల కోసం సిపిఐ నిరంతర పోరాటం

## మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్

శామీర్‌పేట, డిసెంబరు 26, ప్రభాతవార్త : పేదల హక్కుల కోసం, సంక్షేమం కొరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేస్తున్నట్లు మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ తెలిపారు. మంగళవారం శామీర్‌పేటలో 99వ సిపిఐ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సిపిఐ జెండాను మండల కన్వీనర్ నరేందర్ ప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించారు. దీనిలో జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్‌తో పాటు జిల్లా రైతు సంఘం గౌరవాధ్యక్షులు సిహెచ్ దశరథ, జిల్లా అధ్యక్షులు నిమ్మల నర్సింహ్మాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ 1925డిసెంబరు 26న సిపిఐ పార్టీ ఆవిర్భవించిందని, దేశ వ్యాప్తంగ సిపిఐ విస్తరించినట్లు, లక్షలాది మంది సభ్యులతో సిపిఐ పార్టీ కొనసాగుతూ పేదల కోసం పోరాడుతుందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం సిపిఐ పోరాటంలో కీలకపాత్ర పోషించిందని, భూమి లేని వారికి భూములు ప్రభుత్వం పంపిణీ చేసే విధంగ కృషి చేసిందన్నారు. రైతాంగం, కార్మిక,కర్షకుల కోసం సిపిఐ అనేక పోరాటాలు చేస్తూ వస్తుందని ప్రభుత్వాలను నిలదీస్తూ వస్తుందని ఆయన అన్నారు. భూస్వాములకు, జాగీరుదారులకు వ్యతిరేకంగ సిపిఐ పోరాటాలు చేసిందని, వారి హక్కుల కోసం సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వాలను నిలదీస్తూ సాధిస్తూ ముందుకు వెళ్లటం జరుగుతుందని డిజి సాయిలుగౌడ్ పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరంగ చేయకుండ సిపిఐ అడ్డుకుంటుందని ఆయన అన్నారు. సిపిఐ పేదల పక్షాన నిలుస్తుందని సాయిలుగౌడ్ స్పష్టం చేశారు. సిపిఐ పార్టీ తెలంగాణలో మరింత బలపడిందని పేదల పక్షాణ ఉంటూ పోరాటాలు కొనసాగిస్తుందని సాయిలుగౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం గౌరవాధ్యక్షులు సిహెచ్ దశరథ, జిల్లా అధ్యక్షులు నిమ్మల నర్సింహ్మా, మండల కన్వీనర్ డిజి నరేంద్రప్రసాద్, శామీర్‌పేట గ్రామ కార్యదర్శి డి.భూమయ్య, రైతు సంఘం నాయకులు కలమ్మ, కౌసల్య, ఎం.మల్లయ్య, వసంత, ధర్మారెడ్డి, అనిత, అభినంద్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు విజయవంతం చేద్దాం

**ఉత్సవ కమిటీ చైర్మన్, బిసీ మహిళా సంఘం అధ్యక్షురాలు మణిమంజరి**


సమావేశంలో మాట్లాడుతున్న సావిత్రిబాయ్‌పూలే ఉత్సవ కమిటి చైర్మన్ మణిమంజరి

ముషీరాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త: జనవరి 3న జరగబోయే సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని సావిత్రి బాయ్‌పూలే ఉత్సవ కమిటీ చైర్మన్ బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు మణి మంజరి పిలుపునిచ్చారు. మంగళవారం దోమలగూడలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మహిళలకు విద్యను అందించిన చదువుల తల్లి సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను ఈ సందర్భంగా సత్కరించి, సావిత్రిబాయిపూలే జ్ఞాపికలు అందిస్తామని అన్నారు. సావిత్రిబాయ్‌పూలే స్ఫూర్తితో ఈరోజు అనేక మంది మహిళలు చదువుకుని వివిధ రంగాలలో రాణిస్తున్నారని గుర్తుచేశారు. సావిత్రిబాయ్‌పూలే జయంతిని మహిళలందరూ ఒక పండుగలాగా జరుపుకోవాలని, ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అధికారు లను కూడా ఈ వేడుకలకు ఆహ్వానిస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో తారకేశ్వరి, సమతాయాదవ్, సంధ్యారాణి, సుజాత, పద్మజ, దేవిక, రేణుక, లావణ్య, మౌనిక, పద్మశ్రీ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అరబిక్ ఉపాధ్యాయుడు మృతి

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో అరబిక్ ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన మంగళవారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ భాను ప్రకాష్ కథనం ప్రకారం.. ఉప్పర్‌పల్లిలోని హ్యాపిహోంలో నివాసం ఉంటున్న సయ్యద్ అబ్రార్ (24) అరబిక్ టీచర్.కాగా మంగళవారం తెల్లవారు జామున ద్విచక్ర వాహనంపై అరబిక్ ఉపాధ్యాయుడు సయ్యద్ అబ్రార్ ఆరాంఘర్ నుంచి మెహిదీపట్నం వైపు వెళుతున్నాడు.శివరాంపల్లిలోని ఫిల్లర్ నెంబర్ 245 రహదారిలో అబ్రార్ ప్రయాణం చేస్తున్న సమయంలో వెనుక నుంచి అతి వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది.ఈ సంఘటనలో అబ్రార్ సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అబ్రార్ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సంగీతం మానసిక ప్రశాంతతను అందిస్తుంది


గాయనీ ముత్తీవి రాజ్యలక్ష్మిలను సత్కరిస్తున్న దృశ్యం

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: సంగీతం మానసిక ప్రశాంతతను అందిస్తుందని ప్రముఖ గాయకుడు స్వరకిన్నెర చింతలపూడి త్రినాథరావు అన్నారు. గాయత్రీ యతీంద్ర కళాపీఠం ఆధ్వర్యంలో ధనుర్మాసోత్సవం సందర్భంగా సినీ, భక్తి సంగీత విభావరి కార్యక్రమం మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేత్రి, ప్రముఖ గాయనీ ముత్తీవి రాజ్యలక్ష్మి, అధ్యక్షుడు ముత్తీవి శ్రీరామాచార్యులు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా గాయనీ ముత్తీవి రాజ్యలక్ష్మి, టి.గోవిందరావు సంగీత సారధ్యంలో గాయనీమణులు సిహెచ్.సౌభాగ్యలక్ష్మి, డివిడి.నాగమణి, ఎం.శ్రీదేవి, ఎ.అన్నపూర్ణ, పి.రాజరాజేశ్వరి, ఎం.పి.లక్ష్మీదేవి, ఎస్.పద్మారాణి, డాక్టర్ టి.ఉషశ్రీ, వి.రమాదేవి, ఆర్.లక్ష్మి, ఎం.విజయలక్ష్మి, ఎం.రాజ్యం తదితరులు అద్భుతంగా గానం చేశారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్

### 'బెస్ట్ రీజియన్ కౌన్సిలర్' అవార్డు అందుకున్న మురళీకృష్ణ

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: వాకర్స్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ స్థాయిలో జరిగిన కార్యక్రమంలో బాగ్‌లింగంపల్లికి చెందిన ఎస్.మురళీకృష్ణ 'బెస్ట్ రీజియన్ కౌన్సిలర్' అవార్డు అందుకున్నారు. వాకర్స్ క్లబ్స్ విస్తరణ, వాటికి సహకరించడం, సేవా కార్యక్రమాలను విరివిగా నిర్వహించడంతో పాటు వాకర్స్ ఇంటర్నేషనల్‌ను అందరికి తెలిసేలా కార్యక్రమాలను నిర్వహించడం వంటి అంశాలపై కృషి చేసినందుకు ఈ అవార్డు మురళీకృష్ణను వరించింది. ఈ అవార్డు రావడం తనకెంతో సంతోషం కలిగించిందని, రాబోయే కాలంలో మరింత ఉత్సాహంతో వాకర్స్ ఇంటర్నేషనల్ సూచనలతో కార్యక్రమాలు నిర్వహణ, క్లబ్స్ ఏర్పాటుతో పాటు సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. 'బెస్ట్ రీజియన్ కౌన్సిలర్' అవార్డు అందుకోవడం తనపై మరింత బాధ్యతలను పెంచిందని అన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ సభ్యులు బాగ్‌లింగంపల్లిలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి అభినందించారు.


**IN THE COURT OF THE HON'BLE 1ST ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-VTH METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DIST. AT:L.B.NAGAR**
**O.S.NO.821 OF 2023**

Between:
Smt.Enguva Sita Rajya Lakshmi & Others. ...Plaintiffs
AND
All Concerned & Others
To,
All Concerned

Take Notice all the concerned to the subject matter that the above plaintiffs herein have filed the above suit declaring them are being wife, son and daughter as absolute legal heirs of the deceased **LATE SRI E.MURALIDHAR**, S/o.Late E.Krishna Murthy against the defendants in respect of suit schedule property mentioned hereunder. The above case is posted to **24-01-2024 at 10.30am**,for the appearance of all concerned. Hence any person is concerned to the subject matter are hereby directed to appear before the aforesaid Hon'ble court, failing which the matter will be decided on merits.

**SCHEDULE OF PROPERTY**

All that part and parcel of plot Nos. 276 & 277 admeasuring 534 square yards equivalent to 446.48 square meters in survey Nos. 175 & 176 situated at Sai Nagar Housing colony at Ghatkesar Village, Medchal-Malkajgiri District bounded on: **NORTH:** 25' Wide Road, **SOUTH:** Plot No.278, **EAST:** 25' Wide Road, **WEST:** Plot No.293 & 292.

//By Order of the Court//
**Sd/- M.NAGESWARA RAO,** Advocate
H.No.1-1-545/A, 1st Floor, Flat No.102, Aditi Arcade, Gandhinagar, Hyderabad-020
**Cell No. 9848933509.**

**IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE CUM ASST.SESSIONS JUDGE. AT MALKAJGIRI, MEDCHAL-MALKAJGIRI DISTRICT**
**E.P.NO.07 OF 2022 IN O.S.NO.108 OF 2015**

BETWEEN:
B. ADINARAYANA S/O NAGAPPA
**DECREE HOLDER/PLAINTIFF**
**AND**
L.R MUNESHWAR RAO S/O SURYANARAYANA
...JUDGMENT DEBTOR/DEFENDANT

**TO WHOM SO EVER IT MAY CONCERN**

Notice, is herein given to the general public that the following immovable property was attached in execution of the decree on 10.02.2023, and the Hon'ble Court has fixed 22.01.2024 for fixing the terms of proclamation of sale, and the same will be sold in public auction by the Hon'ble Prl. Senior Civil Judge, Medchal Malkajgiri District at Malkajgiri on 17.02.2024 at 10:30 AM, in the premises of the Hon'ble PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL- MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI.

**SCHEDULE OF PROPERTY**

All that the residential House bearing No. 5-7-113/111 on plot No. 111, in Sy. Nos. 25, 26, 27, 28, 30, and 65. admeasuring 145 Square yards or equivalent to 121.22 Square Meters. Plinth area 840.00 Square feet with R.C.C Roof, situated at "Golf View Paradise" Yapral Village, under Alwal Municipality, Malkajgiri Mandal, Ranga Reddy District and bounded by: North: Over Head Tank and Open plot, South: Plot No. 110, East:30'-0" wide road, West by: Plot No. 85. **The Decree Holder Execution Petition amount is Rs. 18,70,216.75/- (Eighteen Lakhs Seventy thousand Two hundred and Sixteen rupees and Seventy Five paise only)**

**(BY ORDER OF THE HON'BLE COURT)**

**A.P VENUGOPAL(Advocate)**
23-496, Bhoodevi Nagar, Trimulgherry Post,Secunderabad-500015.
**Phone: 9849241105**
e-mail.phaniven@yahoo.com.

**IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE, R.R Dist. AT: L.B. NAGAR**
**I.A.No. 631 of 2022 in O.S.NO. 10 of 2008**

Between:-
**Smt. Tahara Begum and others** ...petitioners/plaintiffs
And
**Shaik zameer and others** ...Respondents/defendants

**Esa Bin Obaid Misri** S/o Obaid bin Ali Misri, aged about 34 years, Occ: Business, R/o 20-5-430/1/A, Qezipura, Hyderbad ...Respondent 2
**Khaja Bee** W/o Late Mohd Shareef, aged about; Major, Occ: House wife, R/o H.No. 23-2-286, Moghal pura, Hyderabad.
**Mohd Ibrahim** S/o Late Mohd Shareef aged about: 28 years, Occ; Business, R/o H.No.23-2-286, Moghal pura, Hyderabad.
**Mohd Ismail** s/o late Mohd Shareef aged about: 26 year, Occ: Business, R/o H.No. 23-2-286, Moghal pura, Hyderabad.
**Mohd. Qutubuddin** S/o Mohd. Khaja Hussain, aged about: 33 years, Occ; Business, R/o 8-14-12/5/A, Mailerdeve pally, Ranga Reddy District.
**G. Laxman** S/o G. Ramulu, aged about: 26 years, Occ; Business, R/o. No. 8-14-12/5/A, Mailerdev pally, Ranga Reddy District.
**Mr. Mohammed Rashed Ali** S/o Mohammed Zafar Ali, aged about: 22 years, Occ: Business, R/o H.No. 8-14-12/5/A, Mailerdev pally, R.R.District.
**Mohd Akbar Khan** S/o Late Mohd. Mahboob Khan, aged about: 36 years, Occ: Business, R/o 8-14-12/5/A, Mailerdev pally, R.R. district.
**Mohd. Saleem Khan** S/o Mohd. Mahboob Khan, Aged about: 35 years, Occ: Business R/o 8-14-12/5/A, Mailerdevpally, R.R. District.
...Respondents 5 to 12

Please take notice that the above I.A has filed for appointment of advocate commissioner for division of suit scheduled property in O.S.No. 10 of 2008 and the said IA stand posted for your appearance on 03-01-2024 before the above court. Please do appear before the said court on the said date at 10.30 a.m. in person or through counsel, failing which the matter will be decided in your absence

By order of the court
**J. Rajeshwar Rao, G. Ravinder Goud & C. Neelima**
**Advocates for the petitioners**
H.No. 16-11-1/5/11, Saleemnagar, Malakpet, Hyderabad-500036.

**IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE, R.R Dist. AT: L.B. NAGAR**
**I.A.No. 630 of 2022 in O.S.NO. 10 of 2008**

Between:-
**Smt. Tahara Begum and others** ...petitioners/plaintiffs
And
**Shaik zameer and others** ...Respondents/defendants

**Esa Bin Obaid Misri** S/o Obaid bin Ali Misri, aged about 34 years, Occ: Business, R/o 20-5-430/1/A, Qezipura, Hyderbad ...Respondent 2
**Khaja Bee** W/o Late Mohd Shareef aged about; Major, Occ: House wife, R/o H.No.23-2-286, Moghal pura, Hyderabad.
**Mohd Ibrahim** S/o Late Mohd Shareef aged about: 28 years, Occ; Business, R/o H.No.23-2-286, Moghal pura, Hyderabad.
**Mohd Ismail** s/o late Mohd Shareef aged about: 26 year, Occ: Business, R/o H.No.23-2-286, Moghal pura,Hyderabad.
**Mohd. Qutubuddin** S/o Mohd. Khaja Hussain, aged about: 33 years, Occ; Business, R/o 8-14-12/5/A, Mailerdeve pally, Ranga Reddy District.
**G. Laxman** S/o G. Ramulu, aged about: 26 years, Occ; Business, R/o. No. 8-14-12/5/A, Mailerdev pally, Ranga Reddy District.
**Mr. Mohammed Rashed Ali** S/o Mohammed Zafar Ali, aged about: 22 years, Occ: Business, R/o H.No.8-14-12/5/A, Mailerdev pally, R.R.District.
**Mohd Akbar Khan** S/o Late Mohd. Mahboob Khan, aged about: 36 years, Occ: Business, R/o 8-14-12/5/A, Mailerdev pally, R.R. district.
**Mohd. Saleem Khan** S/o Mohd. Mahboob Khan, Aged about: 35 years, Occ: Business R/o 8-14-12/5/A, Mailerdevpally, R.R.District.
...Respondents 5 to 12

Please take notice that the above I.A has filed for passing the final decree in O.S.No. 10 of 2008 and the said IA stand posted for your appearance on **03-01-2024** before the above court. Please do appear before the said court on the said date at 10.30 a.m. in person or through counsel, failing which the matter will be decided in your absence

By order of the court
**J. Rajeshwar Rao, G. Ravinder Goud & C. Neelima**
**Advocates for the petitioners**
H.No. 16-11-1/5/11, Saleemnagar, Malakpet, Hyderabad-500036.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT RANGA REDDY DISTRICT, TELANGANA STATE. PRESENT: SRI.G.STHITHA PRAJNA, MBA,L.LM. ARBITRATION CLAIM**
**PETITION NO. 197 OF 2023**

M/S.DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (TELANGANA) PRIVATE LIMITED, Hyderabad, Dilsukhnagar Branch. ... Disputant
Vs.
Mrs.PALLAPU BHARATHAMMA & OTHERS ...Opponents

1. Mrs.PALLAPU BHARATHAMMA, W/o. P.LAXMIPATHI, Aged about 45 years, R/o. H.No.7-45, Rai Polu (Village), Ibrahimpatnam (Mdl), Ranga Reddy Dist.
2. Mr.P.CHANDRA SHEKAR, S/o. P.RAGHUPATHI, Aged about 41 years R/o.H.No.Occ: Police Constable, Manchal Police Station, Ibrahimpatnam (Mdl), Ranga Reddy Dist., H.No.7-45, Rai Polu(Village), Ibrahim patnam (Mdl), Ranga Reddy Dist.
3. Mr.ORUSU MAHESH, S/o.O.SRINU, Aged about 33 years, R/o. H.No.2-3-655/35, New Durga Nagar, Amberpet, Hyderabad-500013.
4. Mr.VARIKUPPALA NARSIMHA, S/o. V.RAMULU, Aged about 33 years R/o.H.No.2-8/62, Plot No.43, Adarsh Nagar, Bank Colony, Hayath Nagar, Rang Reddy dist.
5. Mr.P.LAXMIPATHI, S/o.P.NAGAIAH, Aged about 53 years R/o. H.No.7-45, Rai Polu(Village), Ibrahimpatnam (Mdl), Ranga Reddy Dist.
6. Mr.P.NAGA RAJU, S/o.P.AYALU, Aged about 33 years, Occ:Police Constable (A.R), CAR Head Quarters, Amberpet, Hyderabad R/o. H.No.3-47, Lingam pally,Manchal, Ranga Reddy , Ranga Reddy Dist.
7. Mr.R.MALLESH, S/o.R.YADAIAH, Aged about 30 years, Occ: Police Constable, (A.R), CAR Head Quarters,Amberpet, Hyderabad. R/o. H.No.7-45, Rai Polu(Village), Ibrahim patnam (Mdl), Ranga Reddy Dist.

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 5,36,995/-** And the same is posted to date **:02-01-2024** for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Ranga Reddy District, at II Floor, Sony Complex, Prashanth Nagar,i.e., Kukatpally, Hyderabad-500072, at **10.30 AM** if you fail to attend the office of Deputy Registrar of Chit, Arbitrator on that day the case will be heard and decided exparte.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
**SRI.R.ARUN,** Advocate,
11-13-1099/3/3, Plot No.22/5, 2nd Floor, Opp Victoria Metro Station, Dwarakapuram, Kothapet, Ranga Reddy District – 500035.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT AT KUKATPALLY.**
**(Application for reference of a Dispute to Arbitration)**
**ARBITRATION CLAIM PETITION NO.123 OF 2021**

**BETWEEN:**
SRI AKUL CHITS PVT LTD, Hyderabad ...Disputant
Vs.
Ch.Laxman Chary & OTHERS ...Opponents

1. Ch.LaxmanChary, S/o.Ch. Madhava Chary, R/o. H.No.6-74, Thorur, Hayathnagar, Ranga Reddy-501511.
2. S.Sai Shesh Kumar,S/o. Buchaiah Chary, R/o. H.No.6-9-84/2, Shivaram Pally, Near Pillar No.270, WS Colony, Rajendra Nagar – 500052.
3. T.Gireesham, S/o.T.Nagesh,R/o. H.No.4-34, Thorur, Hayathnagar, Ranga Reddy-501511.
4. K.Raghavendar, S/o.K.Devoji, R/o. H.No.3-2, Thoolekhurd village, Near Venu Gopal Swamy Temple, BC Area, Tulekhurd, Ranga Reddy.

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.4,32,109/-** And the same is posted to date **:02-01-2024** for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Ranga Reddy District, at II Floor, Sony Complex, PrashanthNagar, i.e., Kukatpally, Hyderabad-500072, at **10.30 AM** if you fail to attend the office of Deputy Registrar of Chit, Arbitrator on that day the case will be heard and decided exparte.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
**S.SRINIVASA RAO,** Advocate,
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn., East Kalyanapuri, Uppal, Hyderabad-500039.

## కెసిఆర్‌నగర్‌లో ఎల్లమ్మ తల్లి ఆలయానికి భూమి పూజ : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఎల్లమ్మ తల్లి ఆలయానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

**రామంతాపూర్,డిసెంబరు 26 ప్రభాతవార్త :** రామంతాపూర్ కెసిఆర్‌నగర్‌లో ఎల్లమ్మ తల్లి ఆలయానికి మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించడం అభినందనీయమన్నారు. ఆలయాల నిర్మాణానికి తమ ట్రస్ట్ తగు చేయూత అందిస్తుందన్నారు. భక్తిభావాన్ని పెంపొందించేందుకు ఆలయాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు గంధం నాగేశ్వర్‌రావు, గడ్డం రవికుమార్, డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.ముస్తాక్, సూరం శంకర్, చాంద్ పాషా, నరేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక భావనతో మానసిక ప్రశాంతత



దత్తాత్రేయ జయంతి సందర్భంగా పూజలు చేస్తున్న రవికుమార్ తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** ఆధ్యాత్మికభావనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఉత్సవ కమిటీ ఛైర్మన్ చౌకి రవికుమార్ పేర్కొన్నారు. దత్తాత్రేయస్వామి వారి జయంతిని పురస్కరించుకుని ఓల్డ్ మలక్‌పేట మున్సిపల్ కాలనీలోని దత్తాత్రేయ ఆలయంలో రవికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా మంది ఛైర్మన్ వేమూరి రాంకోటేశ్వరరావు, చెగిరెడ్డి మదన్ మోహన్‌రెడ్డి, రామకృష్ణ, రఘు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న గణేష్‌నేత

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క నేతన్నలకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత సంఘం నాయకులపై ఉందని భావన ఋషి సహకార గృహ నిర్మాణ సంఘం నిర్వాహకులు సీత ఆంజనేయులు, కర్నాటి వెంకటేష్ నేతలు పేర్కొన్నారు. ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం, ఆర్కేపురం డివిజన్ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పున్న గణేష్‌నేత అధ్యక్షతన జరిగింది. సంఘానికి సొంత భవనం ఏర్పాటు చేసుకోవడంపట్ల కార్యవర్గాన్ని వారు అభినందించారు. కుల బాంధవులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి కష్టసుఖాలను తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా నాయకులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామునేత, బొమ్మ రఘురాం నేత, గడ్డం లక్ష్మీనారాయణ, తలాటి రమేష్, కౌకుంట్ల రవితేజ, జిల్లా జగన్నాథం, గుర్రం విశ్వేశ్వర్, గుర్రం శ్రవణ్, పడాల రవీందర్, సీత వెంకటేశం, జెల్లా సూర్యకాంత్, సిరిపల్లి ప్రభాకర్, నగేష్, పున్న రమేష్, మిర్యాల సుదర్శన్, వర్ణలీల, పూర్ణిమ, పేరాల సుజాత, రమాదేవి పాల్గొన్నారు.

## బేతేలు చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న కె.ఆర్.పద్మారావు

**సైదాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** సైదాబాద్ కాలనీలోని బేతేలు చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు డాక్టర్ కె.ఆర్. పద్మారావు ఆధ్వర్యంలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం అందజేస్తున్న క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మారావు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ మానవాళికి శాంతి సందేశాన్ని అందిస్తుందన్నారు. ప్రభుత్వం క్రిస్మస్ కానుకలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కె.సుదర్శన్‌రావు, ఆర్.నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్పగడ్డ శాలివాహన సంఘం క్యాలెండర్ అవిష్కరణ : కార్పొరేటర్ బన్నాల గీత



శాలివాహన సంఘం క్యాలెండర్ అవిష్కరిస్తున్న కార్పొరేటర్ గీత తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 26 ప్రభాతవార్త :** ఉప్పల్ బీరప్పగడ్డ శాలివాహన సంఘం క్యాలెండర్‌ను మంగళవారం చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి పాండు, కోశాధికారి శ్రీనివాస్ తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ గీత పాల్గొని క్యాలెండర్ అవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉప్పల్ బీరప్పగడ్డ శాలివాహన సంఘం అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఆర్థికంగా, సామాజికంగా రాణించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్, కొండల్‌రెడ్డి, కె.జగన్, శ్యామ్, బాలు పలువురు సంఘం నేతలు పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్ ఆలయానికి చేరుకున్న శ్రీరామ అక్షితలకు భక్తుల ప్రత్యేక పూజలు



అక్షితలను తలపై పెట్టుకుని తీసుకువెళ్తున్న సుమిత రఘుమారెడ్డి



పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ తదితరులు

**సైదాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** జనవరి 22న అయోధ్యలోని శ్రీరాంలాల మందిరంలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య నుంచి కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామి ఆలయానికి చేరుకున్న శ్రీరామ అక్షితలకు భక్తులు పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డి, సుమిత దంపతులు అక్షితలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**సైదాబాద్‌లో శ్రీరామ పాదుకలకు భక్తుల పూజలు...** అయోధ్యనుంచి తీసుకువచ్చిన శ్రీరామ పాదుకలు, నదీ జలాలను సైదాబాద్ డివిజన్ జీఎ1 కాలనీలోని శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత వైష్ణవి భువనేశ్వరి దేవాలయంలో భక్తుల కోసం ఉంచారు. కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి మంగళవారం శ్రీరామ పాదుకలు, నదీజలాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అయోధ్యలో రూపుదిద్దుకుంటున్న శ్రీరాముడి భవ్య మందిరం జనవరి నెలలో భక్తుల కోసం తెరుచుకోనుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** సిపిఐనాయకుడు కందుల సుధాకర్ ఆధ్వర్యంలో నాగోల్ డివిజన్ డబల్ బెడ్‌రూమ్ వద్ద 99వ సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందొజ్ రవీంద్రచారి, భవన నిర్మాణ కార్మిక రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌గౌడ్, ఎల్బీనగర్ కార్యదర్శి సోమిడి శేఖర్‌రెడ్డి, సరూర్‌నగర్ మండల కార్యదర్శి బాతరాజు నరసింహ, బొడ్డుపల్లి కృష్ణ, రాములుగౌడ్, యాదయ్య, లాల్‌పటేల్, శ్రీదేవి, లక్ష్మి, రాధా, దుందిగ లక్ష్మి, శోభ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాబా పీఠంలో దత్తాత్రేయ స్వామి జయంతి

**సరూర్‌నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్‌లోని శ్రీ సాయిబాబా పీఠంలో ప్రథమ దత్తావతారమైన శ్రీపాద శ్రీవల్లభుల వంశంలో 34వ తరానికి చెందిన శ్రీదత్త సిద్ధాంత ఆదికర్త, సాయిబాబా పీఠాధిపతి పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ మంగళశాసనములతో దత్త జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, దత్తస్వామి విగ్రహానికి నమక చమకములతో అభిషేకం, శ్రీ సూక్తం, పురుషసూక్తం, అష్టోత్తర శతనామాలతో అర్చన తదితర పూజలను జరిపారు. అనంతరం గురు చరిత్ర పారాయణం చేసి హారతి, తీర్థ ప్రసాదంతోపాటు అన్నప్రసాద వితరణ చేశారు.

## రంగనాయకుల కాలనీలో మేయర్ రోడ్డు పనుల పరిశీలన : మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని 12వ డివిజన్ మామిడిపల్లి రంగనాయకుల కాలనీలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలించారు. స్థానిక కార్పొరేటర్ యాతం పవన్‌కుమార్ యాదవ్‌తో కలిసి ఆమె రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె రోడ్డు నిర్మిస్తున్న వారికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆదిల్ల జంగయ్య, సతీష్‌గౌడ్, స్థానికులతో పాటు మీర్‌పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ పోరెడ్డి పద్మా భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్‌నగర్‌లో సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం

**సరూర్‌నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మీర్‌పేట్ లెనిన్‌నగర్‌లోని బాలాపూర్ మండల సమితి సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ప్రధాన కార్యదర్శి అయోధ్య వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి సమక్షంలో వెంకట రమణారెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సిపిఐ పాత్ర చిరస్మరణీయమన్నారు. నాటి నుండి నేటి వరకు పేదల పక్షాన నిలుస్తూ లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.నరేందర్, పిచ్చిరాజు, అంజయ్య, దశరథ, శేఖర్ రెడ్డి, రజియాబేగం, మిరియాల లక్ష్మమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ వ్రతం

**సరూర్‌నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని శివసాయి నగర్ కాలనీలోనున్న శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో మార్గశిరమాస పౌర్ణమిని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. అర్చకులు వేమూరి రాజేశ్వర స్వామి, లక్ష్మీ గణపతిరావుల ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సంతోష్‌రెడ్డి, రామ్మోహన్‌రావు, వెంకటకృష్ణారావు, గంగా రామకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## బాలాపూర్‌లో ఘనంగా అయ్యప్ప పడి పూజ



పడి పూజను నిర్వహించిన ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శశిధర్‌రెడ్డి గురుస్వాములు

**సరూర్‌నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** అయ్యప్ప స్వామి మండల పూజను పురస్కరించుకొని బాలాపూర్‌లోని అయ్యప్ప సన్నిధానంలో ఆధ్వర్యంలో పడి పూజా కార్యక్రమాన్ని గురుస్వామి టేకుల శశిధర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, అరవింద్ రెడ్డి, ప్రణయ్‌రెడ్డిలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాపూర్ అయ్యప్ప సేవా సమితి గురుస్వాములు పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి పడి వెలిగించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కొలన్ కృష్ణారెడ్డి, జూకంటి సురేష్‌గౌడ్, గుండోజు వెంకటాచారి, గోపాల్ యాదవ్, వినోద్‌రెడ్డి, జగన్‌రెడ్డి, శ్రీను, హరికిషన్, సదానంద్‌రెడ్డి, సీతారాం రెడ్డి, ఆనంద్, చిరంజీవి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిక్షపతి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ఎగ్గె బిక్షపతిగురుస్వామి నేతృత్వంలో నాగోల్ డివిజన్ జైపురికాలనీలోనే ఎగ్గే మల్లేశం ఫంక్షన్‌హాల్‌లో పడి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పల్లె మహేష్‌గౌడ్ నేతృతంలో బిక్షపతిగురుస్వామి 18వ మాలధారణ పూర్తయిన సందర్భంగా భారీ ఎత్తున భక్తి శ్రద్ధలతో పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ఈ పడిపూజ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, సిద్ధల శంకర్, డప్పు రాజు, వస్పరి మల్లేష్ అయ్యప్పస్వామి భక్తులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి కృషి : బలాల



మహిళలకు క్రిస్మస్ కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నామని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మలక్‌పేట స్టాన్లీ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో పలువురు మహిళలకు ఎమ్మెల్యే బలాల క్రిస్మస్ కానులకను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సోదరభావంతో శాంతియుతంగా జీవించాలన్నారు. శాంతి, కరుణ, సహనం, ప్రేమ విలువలను ఏసుక్రీస్తు ప్రపంచానికి చాటారని అన్నారు. యేసు జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మినాజుద్దీన్, క్రిస్టియన్ అసోసియేషన్ నాయకులు సల్మాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప మహా పడి పూజ



పడిపూజలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త, మొగుళ్లపల్లి ఉపేందర్‌గుప్తా

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మొగుళ్ళపల్లి యువసేన నిర్వాహకుడు డాక్టర్ మొగుళ్ళపల్లి ఉపేందర్‌గుప్తా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీఅయ్యప్పస్వామి మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ మహా పడి పూజలలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి మహా పడిపూజ లోకకళ్యాణార్థం నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమానికి ప్రముఖ అయ్యప్ప పూజ సేవకులు, గానగాధర్వులు, బ్రహ్మశ్రీ రమణ గురు స్వామి నిర్వహణలో శ్రీ శ్రీధర్‌స్వామి పర్యవేక్షణలో మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. అన్నప్రసాద దాతలకు స్వామి ఆశీస్సులు, చిరు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీనివాస్ గుప్తను సన్మానించారు. వందలాది అయ్యప్పస్వామిభక్తులు పాల్గొని అయ్యప్పస్వామి కీర్తనలు, భక్తిగీతాలను ఆలపిస్తూ అయ్యప్పస్వామిని కొలిచారు. ఈ కార్యక్రమంలో నరేష్‌గుప్తా, రమణ, జిన్నం వేణు, బాలరాజుగుప్తా, వేణుగుప్త, కిషన్‌గుప్తా, అయ్యప్పస్వామి భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప స్వామి వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



అయ్యప్పస్వామి వారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నాచారం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** నాచారంలోని సావర్కర్‌నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ 16 వ వార్షికోత్సవ వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై స్వామికి ప్రత్యేక పూజలుచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సిఎస్.మల్లేష్, ప్రధానకార్యదర్శి బండా శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, భూపాల్ రెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి, కట్ట బుచ్చన్నగౌడ్, రాజేష్‌గౌడ్, విఠల్ యాదవ్, కొరపాక అంజి, నరసింహ్మా, అర్జున్, చంద్రశేఖర్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపథంలో భాగ్యనగర్ సొసైటీ : మర్రి



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** 2024లోనూ భాగ్యనగర్ రైతు సేవాసహకార సంఘాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకుపోతామని సంఘ ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. నాదర్‌గుల్‌లోని సంఘ కార్యాలయంలో సోమవారం పాలకవర్గ డైరెక్టర్లతో కలిసి 2024 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధే లక్ష్యంగా పాలకవర్గం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీఛైర్మన్ పెత్తుల్ల పుల్లారెడ్డి, డైరెక్టర్లు యెల్చల సుదర్శన్‌రెడ్డి, కందాడి జ్యోతిశ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిగిరిరాజ్, శ్రీరాంరెడ్డి, సొసైటీ అసిస్టెంట్ మేనేజర్ సువర్ణ, సిబ్బంది కరుణాకర్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మరణం లేని పార్టీ సి.పి.ఐ. : దశరథ్



సిపిఐ జెండాను ఆవిష్కరిస్తున్న దశరథ్ ఇతర తదితరులు

**మల్కాజిగిరి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరిచౌరస్తాలో సిపిఐ మండల కార్యదర్శి టి.యాదయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సభ్యులు సిహెచ్ దశరథ్ అరుణ పతాకాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ, స్వతంత్రానికి పూర్వమే పురుడు పూసుకుని ఇప్పటికీ కొనసాగుతున్న అతికొద్ది రాజకీయ పార్టీలలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రముఖమైదని 1925 డిసెంబర్ 26వ తేదీ కాన్పూర్‌లో స్థాపించబడి ఇప్పటికీ 98 సంవత్సరాలు పూర్తి చేసుకుని 99వ ఏట అడుగుపెడుతుంది ప్రపంచ పరిణామాలను గమనిస్తే వామపక్ష పార్టీలకు ప్రత్యేకించి సిపిఐకి మంచి రోజులు రాబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి, నాయకులు కాసర్ల నాగరాజు, ఏ.అశోక్, ఎస్.కె.అజిత్,బి.యాదగిరి ఏ.కమలాకర్ ఆర్.వెంకటేష్ బి.లింగం, జె.వెంకటరమణ, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వినాయక్ నగర్ సిపిఐ కార్యాలయంముందు, నేరెడ్‌మెట్, ఐఎన్‌నగర్, హిల్‌టాప్‌కాలనీలో సిపిఐ నాయకులు జెండాలు ఆవిష్కరించారు.

## ట్రాఫిక్ సమస్యల నుంచి కాలనీవాసులకు విముక్తి కల్పిస్తాం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



కాలనీవాసుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**వనస్థలిపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని కమలనగర్ కాలనీవాసుల కోరిక మేరకు మంగళవారం ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. దానిలో భాగంగా రైతు బజార్ వద్ద ఉదయం సాయంత్రం వేళల్లో తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ట్రాఫిక్ సమస్యలనుంచి విముక్తి కలిగించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే రైతు బజార్ వద్ద వ్యాపారం చేసుకునే వారిని, కాలనీవాసులను పిలిపించి సమావేశం ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కాకుండా చూసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్‌గౌడ్, మల్లీశ్వరిరెడ్డి, మాజీ అధ్యక్షులు మల్లేష్‌ముదిరాజ్, దీపావళి శ్రావణ్, సత్తిరెడ్డి, అధ్యక్షులు రాజ్‌కిరణ్, జనరల్ సెక్రటరీ సుబ్బారావు, సభ్యులు టీ.వి.రావు, భారత్ సింగ్, జ్యోతి రెడ్డి, సత్యనారాయణయాదవ్, గణేష్, అచ్యుత్ రామారావు, నాగమల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి రాములవారి అక్షితల పంపిణీ : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



రాములవారి అక్షితలను ఊరేగిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముల వారి అక్షితలను ప్రతిఇంటికి పంపిణీ చేయనున్నట్లు మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం, దిల్‌సుక్‌నగర్ విభాగ్ ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన శ్రీరాములవారి అక్షితల ఊరేగింపు కార్యక్రమాన్ని సలీంనగర్‌లో నిర్వహించగా ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 1వ తేదీనుండి 15వ తేదీవరకు ప్రతిఇంటికి శ్రీరాములవారి అక్షితల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అయోధ్య శ్రీరామ మందిర చిత్రం, ఆహ్వాన పత్రం అందజేయడంతోపాటు వితరణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. జనవరి 22వ తేదీన అయోధ్యలో ప్రాణప్రతిష్ట సందర్భంగా అన్ని దేవాలయాల్లో ఉదయం 11 గంటలనుండి భజన, నామ సంకీర్తన కార్యక్రమాలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, నాయకులు సందడి సురేందర్‌రెడ్డి, మోహన్, గౌర దేవేందర్, శ్రీధర్‌రెడ్డి, రాముయాదవ్, లక్ష్మణ్‌రావు, వరప్రసాద్, సంతోష్, చందు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సిపిఐ జెండాను ఆవిష్కరిస్తున్న ఒరుగంటి యాదయ్య తదితరులు

**తుర్కయాంజల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను తుర్కయంజల్ మున్సిపాలిటీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు తుర్కయంజాల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఒరుగంటి యాదయ్య హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. డిసెంబర్ 26, 1925లో కాన్పూర్లో ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారత స్వతంత్ర పోరాటంలో కీలక భూమిక పోషించిందన్నారు. స్వతంత్రం అనంతరం ఆర్థిక అసమానతలు తగ్గించాలని, కార్మికుల హక్కుల కోసం, భూమికోసం, భుక్తి కోసం, అనేక ప్రభుత్వ పరిశ్రమలను ఏర్పాటు చేయడంకోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. భవిష్యత్తులో కూడా అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామని యాదయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐజిల్లా సమితి సభ్యులు పి.శివకుమార్‌గౌడ్, కాటంరాజు, అనురాధ, విజయ, పల్లపు శివకుమార్, భాస్కర్, సుందరమ్మ, ఆనంద్, గువ్వల రాజు, ప్రవీణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ఘనంగా దత్త పౌర్ణమి వేడుకలు

**సైదాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్‌లోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి సాయిబాబా దేవాలయంలోని దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దత్తపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేకపూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం స్వామి వారి ఊరేగింపును భక్తజన సందోహం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు శివశ్రీ డాక్టర్ పండరి శివశంకర్‌శాస్త్రి, ఫౌండర్ ట్రస్టు ఛైర్మన్ గుంటి లక్ష్మణ్, కార్యనిర్వాహణాధికారి ప్రేమ్‌కుమార్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ కె.ఎల్.రెడ్డినగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న పన్నాల

**నాచారం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మల్లాపూర్‌లోని కె.ఎల్.రెడ్డినగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా పల్లా మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాకూబ్‌రెడ్డితో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతక అధ్యక్షులు, కార్యదర్శులను వార్డు ఆఫీస్‌లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. స్థానిక సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.